# ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

## విశాఖపట్నం కేంద్రం

## జాతీయ వార్తలు

తేదీ: 29-09-2025 సమయం : రాత్రి 8 గం. 30 ని.లు

## ముఖ్యాంశాలు

- ❖ అంతర్గత, బాహ్యాపరమైన భద్రతా సవాళ్ళను ఎదుర్కోవడానికి రక్షణ దళాలు సిద్ధంగా ఉండాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కోరారు.
- ❖ భారతదేశం భూటాన్ ల మధ్య రైలు అనుసంధానంతో వాణిజ్య బంధం మరింత బలోపేతం అవుతుందని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు.
- ❖ యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అక్టోబర్ 1 నుండి అమల్లోకి వస్తుందని కేంద్రమంత్రి పియూష్ గోయల్ తెలిపారు.
- ❖ కరూర్ లో జరిగిన తొక్కిసలాట ఘటనలో మృతుల కుటుంబాలకు ప్రభుత్వం 2 లక్షల రూపాయల పరిహారం అందిస్తుందని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు.

=========================

అంతర్గత, బాహ్యాపరమైన భద్రతా సవాళ్ళను ఎదుర్కోవడానికి రక్షణ దళాలు సిద్ధంగా ఉండాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కోరారు. న్యూఢిల్లీలో ఈ రోజు జరిగిన ఇండియా కోస్ట్ గార్డ్ కమాండర్ల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ... వర్తమాన కాలంలో అన్ని వైపులా నుండి భద్రతాపరమైన సమస్యలు ఉన్నాయని అన్నారు. ఈ సమయంలో రక్షణ దళాలు రియల్ టైమ్ స్పందించేలా సంసిద్ధతతో ఉండాలని సూచించారు. అదే విధంగా సముద్ర భద్రత ఒక ముఖ్యమైన సవాలుగా ఉందని అన్నారు. భారతదేశ తీర ప్రాంత సరిహద్దు చాలా పెద్దదని ప్రమాదం కూడా అంతే స్థాయిలో ఉండేదుకు అవకాశం ఉందని రక్షణ మంత్రి పేర్కొంటూ...

(వాయిస్ 30 సెకన్లు)

=========================

భారతదేశం భూటాన్ మధ్య రైలు అనుసంధానంతో బంధం మరింతగా బలోపేతం అవుతుందని రైల్వే శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. న్యూఢిల్లీలో ఈ రోజు జరిగిన ఒక కార్యక్రమంలో భారత్ భూటాన్ విదేశాంగ కార్యదర్శులు రైలు అనుసంధానానికి సంబంధించి అధికారిక ఒప్పందంపై సంతకం చేశారు. ఈ సందర్భంగా అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ...

భారతదేశం భూటాన్‌కు అతి పెద్ద వాణిజ్య భాగస్వామి అని అన్నారు. ఈ వాణిజ్యంలో ఎక్కువ భాగం భారతీయ ఓడరేవుల ద్వారా జరుగుతోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రైలు అనుసంధానం కలిగి ఉండటం చాలా ముఖ్యమని అశ్విని వైష్ణవ్ వివరిస్తూ...

(వాయిస్ 26 సెకన్లు)

=========================

స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (FTA) అక్టోబర్ 1 నుండి అమల్లోకి వస్తుందని కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖా మంత్రి పియూష్ గోయల్ తెలిపారు. యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ (EFTA) దేశాలైన ఐస్లాండ్, లీచ్టెన్‌స్టెయిన్, నార్వే, స్విట్జర్లాండ్‌లలో ఈ ఒప్పందం అమలు అవుతుందని చెప్పారు. అభివృద్ధి చెందిన దేశాలు భారతదేశంతో FTAలపై సంతకం చేయడానికి ఆసక్తిగా ఉన్నాయని ఆయన తెలిపారు. భారతదేశం ఇప్పటికే UAE, ఆస్ట్రేలియా, బ్రిటన్ లతో ఒప్పందాలను కుదుర్చుకుందన్నారు. గ్రేటర్ నోయిడాలో ఈరోజు జరిగిన ఉత్తర ప్రదేశ్ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన ముగింపు సమావేశంలో కేంద్రమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతదేశం విదేశీ మారక నిల్వలు 700 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని చెప్పారు. 2014 నుండి భారతీయ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతూ.. 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారిందని అన్నారు.

=========================

తమిళనాడులోని కరూర్ లో జరిగిన తొక్కిసలాటలో మరణించిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికీ 2 లక్షల రూపాయల చొప్పున ప్రభుత్వం పరిహారం అందిస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. అలాగే, గాయపడిన వారికి 50 వేల రూపాయల సహాయం మొత్తాన్ని ప్రత్యక్ష ప్రయోజన బదిలీ ద్వారా వారి కుటుంబాలకు అందిస్తామని మంత్రి తెలియజేశారు. ఈ నెల 27న కరూర్ లో జరిగిన దుర్ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకునేందుకు కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ తో కలసి ఆమె ఘటనా స్థలిని ఈరోజు సందర్శించారు.

=========================

దేశంలో గత 11 సంవత్సరాలుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అనేక రంగాలలో విశేష అభివృద్ధిని సాధిస్తోంది. ముఖ్యంగా సుపరిపాలనకు అధిక ప్రాధాన్యమిస్తూ చేపడుతున్న కార్యక్రమాలు దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నాయి. "సేవా పర్వ్" పేరుతో వాటిపై ఆకాశవాణి విశాఖపట్టణం ప్రాంతీయ వార్తా విభాగం ప్రత్యేక కథనాలను అందిస్తోంది. అందులో భాగంగా అటల్ పెన్షన్ యోజనపై ఒక కథనాన్ని ఇప్పుడు విందాం..

(వాయిస్ 106 సెకన్లు)

=========================

స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ప్రచారం కింద దేశ వ్యాప్తంగా ఇప్పటివరకు 9 లక్షలకు పైగా వైద్య శిబిరాలను నిర్వహించామని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా చెప్పారు. ఢిల్లీలో ఒక ప్రైవేట్ వార్తా సంస్థ నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ రోజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... 3.6 కోట్లకు పైగా ప్రజలు ఇప్పటికే వివిధ ఆరోగ్య సమస్యలకు సంబంధించి స్క్రీనింగ్ చేయించుకున్నారని చెప్పారు. అక్టోబర్ 2 నాటికి ఈ సంఖ్య నాలుగు కోట్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నామని పేర్కొన్నారు. దేశ ఆరోగ్య వ్యవస్థలో నియంత్రణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని కేంద్రమంత్రి చెప్పారు.

=========================

రాజకీయ పార్టీలు, ఇతర సంస్థలు నిర్వహించే బహిరంగ కార్యక్రమాలకు నిబంధనలు, మార్గదర్శకాలను రూపొందించనున్నట్లు తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు  ప్రకటించింది. జస్టిస్ అరుణ జగదీశన్ విచారణ కమిషన్ తన నివేదికను సమర్పించిన అనంతరం దీనికి సంబంధించిన విధి విధానాలను రూపొందిస్తామని ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ తెలిపారు. నిబంధనలు, మార్గదర్శకాలపై అన్ని రాజకీయ పార్టీలు, సంస్థలతో సంప్రదింపులు జరుపుతామని అన్నారు.

=========================

దేశంలోని గుజరాత్, కొంకణ్, గోవా మధ్య మహారాష్ట్రాలలో రానున్న 24 గంటలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది. ఆ వివరాలను వాతావరణ శాఖ అధికారి శశికాంత్ మిశ్రా తెలియచేస్తూ...

(వాయిస్ 33 సెకన్లు)

=========================

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈరోజు నష్టాల్లో ముగిశాయి. ఉదయం సెన్సెక్స్ 80,426 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై.. చివరికి 62 పాయింట్ల నష్టంతో 80,364 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 19 పాయింట్ల నష్టంతో 24,634 వద్ద ముగిసింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 88 రూపాయల 76 పైసలుగా ఉంది.

=========================

=========================